మామిడి పరిక్షేప

ఆశ్చర్యం!

సుదీర్ఘ విరామం తర్వాత వారం రోజుల క్రిందట నువ్వు కలిసావ్. అబ్బ! నిజంగా ఎంత ఆశ్చర్యమేసిందో! సంతోషంతో క్షణకాలం గుండె స్పందించడం మానేసి "అలా గుడ్లప్పగించి చూస్తావేం?" అన్న నీ గొంతు గద్దింపుతో మళ్ళీ స్పందించడం మొదలుపెట్టుకొంది.

ఇంతకాలం నేను వసంతం కోసం వీక్షించే కోకిలలా నిరీక్షించింది ఈ క్షణం కోసం కాదూ?

నా హృదయపు అన్ని వైపులనున్న అన్ని కవాటాలను తెరచి ఆశగా ఎదురుచూసింది. ఈ పలకరింపు కోసం కాదూ?

నా మెదడు ప్రొజెక్టర్‌ని ఆన్‌చేసి నిరంతరం నీ రూపాన్ని ఆవిష్కరించుకుంటూ, ఆ నిశ్చల ఛాయచిత్రంలో ఆత్రంగా అటూ ఇటూ వెదుకులాడింది. ఈ చిరునవ్వు కోసం కాదూ?

నిన్ను చేరుకోలేని నా నిస్సహాయతకు కుమిలిపోతూ, నీకు అల్లంతదూరాన నిలబడి గాలిలోకి దోసిలి చాచినది ఈ చూపులకోసం కాదూ?

ఇంతకాలానికి—

వసంతం వచ్చింది — కోకిల ఆనందంగా పాడింది.

మిలిటరీలో చేరిన భర్త ఉత్తరం కోసం కనపడిన పోస్ట్‌మేన్‌నల్లా అడిగిన నూత్నవధువు చేతిలో ఉత్తరం పడింది.

నింగికీ, నేలకూ వారధిని నిర్మిస్తున్న వర్షంలో తను చేసిన కాగితప్పడవ కాలువ గుండా వీధిమలుపు వరకు చేరుకోవడంతో పిల్లవాడి ముఖంలో విజయం తొంగిచూసింది.

కోకిల గీతంలో నా హర్షం ఉంది! నూత్న వధువుకళ్ళల్లో నా వీక్షణ ఉంది!! పిల్లవాడి గుండెలో నా మనసుంది!!!

నీకూ నాలాగే అన్పించిందా? ఏమో?!

నీతో మాట్లాడిన రోజు, జామచెట్టు కింద ఆకుల సందుల్లోంచి ప్రవహిస్తూన్న పండువెన్నెల వెలుగులో పిట్టగోడ కానుకొని తదేకంగా నిన్ను చూస్తూ చెప్పులులేని కాళ్ళ కింద పచ్చిక బయళ్ళు గిలిగింతలు పెడ్తుండగా, నేను రాసిన కవితని నీకు వినిపించా.

"నీ లయబంధుర
సుమసుందర నయనాల కోసం
అంబరవీధిలో ఏకాకినై
తపిస్తూ, జపిస్తూ,
నర్తిస్తూ, కీర్తిస్తూ
నీ కోసం,
నీ ప్రేమ కోసం...."

"చాలా బాగుంది. ఇంత బాగా ఎలా రాశావ్?" నీ మెచ్చుకోలు ప్లస్ సందేహం.

"మై షాయర్ తో నహీ
మగర్ యే హసీ
జబ్ సె దేఖా మైనె తుర్‌ఖో
మీర్‌ఖో షాయరీ ఆగయీ" గీతమే నా సమాధానం.

"సమాధానంలోనూ భావుకతేనా?"

"నేను పుట్టీ పుట్టగానే 'కేర్'మని కళ్ళు తెరిచి నిన్ను ఘాసా! అంతే!.... భావుకుణ్ణి అయిపోయా!"

"నాలో అంతగా ఏముందీ?"

"ఏముందా?.... నన్ను విపణిని చేసే సౌందర్యం లేదూ? నన్ను మధురోహలలో ఊయలలూగించే తీయతీయని మాటలు లేవూ? నా గుండెలోతుల్ని [illegible] శించే చూపులు లేవూ? నీ కొనగోళ్ళ చివరల నుంచి జాలువారి, నా ముఖాన్ని కప్పివేసే నీ చేవ్రాలు [illegible] లేదూ? నా మెదడుని ఆసాంతం [illegible] రూపం లేదూ?" ఉద్వేగంగా నా జ[illegible]

"నేను అందరికీ అలా కన్పించను. మరి నీకే ఎందుకలా కన్పిస్తాను?"

"ఎందుకంటే... నన్ను నీలో వెతుక్కుంటున్నాను కనుక. విథ్‌షల్ హేవ్ అవర్ సిరోప్ అండ్ డబుల్ అవర్ సైట్స్ బై షేరింగ్ దెమ్. అని ఎవరో అన్నట్లు నీలో నాకు ఆత్మీయమైన తోడును చూసుకుంటున్నాను కనుక. నాలోని సమస్తాన్నీ నీతో పంచుకుందామని అనుకుంటున్నాను కనుక." ఉద్రేకంగా నాలోని నన్ను నీ ముందు ఆవిష్కరించుకున్నాను.

"నీకు తోడు కావాలని ఎందుకన్పించింది?" ఆఫీసు ఉద్యోగానికి ఇంటర్‌వ్యూలా నీ ప్రశ్నలు.

"నేను ఒంటరిని కానుఅని చెప్పుకోవడానికి. నాకంటూ ఒక వ్యక్తి ఉందని సంతృప్తిపడటానికి. నా గురించి ఆలోచించడానికీ, నన్ను కనిపెట్టుకుని ఉండటానికీ, నన్ను పట్టించుకోవడానికీ నాకూ ఓ సాటి మనిషి అండ ఉందని తృప్తి చెందడానికి. నిజానికి... ఈ ప్రపంచంలో తనకంటూ ఒక వ్యక్తి ఉందనే భావన నుండి వచ్చే ఆనందం ఉంది చూసావూ? ఆ ఆనందం కోసమనీ, ఆ అనురాగం కోసమనీ నీలో నన్ను ప్రతిబింబించుకున్నాను."

"నా మనసు నెరిగి నాతో సన్నిహితంగా ఉండి నన్ను అర్థంచేస్కోగల నిన్ను నా సహచరిగా భావించడంలో తప్పుందంటావా? చూడు నేస్తం! నన్ను నన్నుగా ప్రేమించగల మహోన్నతమైన హృదయం గల స్త్రీమూర్తి నాకు కావాలి. అది నీలో ఉంది! నన్ను, నా చేష్టలనూ అర్థంచేస్కోగల అవగాహనా సామర్థ్యం గల వనిత అవసరం నాకెంతో ఉంది. అలాంటి వనితవు నువ్వే! నా ప్రతి చర్యనీ, పరామర్శించి ప్రోత్సహించడమో లేక విమర్శించడమో చేయగలిగే సహృదయత గల మహిళ నా వెన్నంటి ఉండాలి. అది నువ్వు చేయగలవని నా నమ్మకం."

"నన్ను నన్నుగా ప్రేమించుటకు
నా కోసమే కన్నీరు నించుటకు
నేనున్నానని నిండుగ పలికే
తోడొకరుండాలని, అలాంటి తోడును నీనుండి పొందాలని నేననుకోవడం అత్యాశ కాదుకదా! మాట్లాడవేం నేస్తం? తలవంచి మౌనంగా నేలపైని గడ్డిపరకల్ని చూస్తావేం?"

"నీకు మర్లే నేను నిన్ను భావించకపోతేనో..." బాంబులాంటి మాటలు నీ నుండి.

నా గుండెల్లో ఒక పెద్ద విస్ఫోటనం. అనూహ్యమైన మాటలు కావూ ఇవి? అవి విన్న వెంటనే నా చూపులు ఎంత నిశ్చలం అయిపోయాయనీ, వాక్ప్రవాహంలో పరుగులెత్తుతున్న నా పెదాలు ఎంత చచ్చుబడిపోయాయనీ, శరీరమంతా ఎంత స్తబ్దమైందనీ, కనుగుడ్లలోకి ఆశ్రువులు ఎంత పెల్లుబికివచ్చాయో! చెవులు ఎంతగా ప్రతిధ్వనించాయో! ఎక్కడో దూరాన మైక్‌లో తిరుగుతున్న

"యే దునియా
యే మెహఫిల్
మురేఖ్ కామ్‌కీ నహీ" గీతం లీలగానైనా సూటిగా వచ్చి నా మనసులో బాయ్‌నెట్‌లా గుచ్చుకుంది.

నిర్జీవమై భూమిపై పాతుకుపోయిన కాళ్ళను భారంగా ఈడ్చుకుంటూ తలదించి, చేతుల్ని వాల్చేసి నీ సమక్షం నుండి నిష్క్రమించా!

మౌనంగా, మ్లానంగా, వేదనగా, ఖేదంగా నీ ఎదుటి నుండి వెళ్ళి నాగది తలుపులకి జారగిలబడి రోదించా!

నాకు బాధేసింది!

నువ్వు తిరస్కరించినందుకు కాదు. నేను నిజంగానే ఒంటరివాణ్ణి అన్న ఆలోచనే నన్ను బాధపడేలా చేసింది.

నేను ఒంటరివాణ్ణి!

అవునా?!

ఒంటరి వాడంటే—

స్నేహితులు, బంధువులు, ఆప్తులు, సంబంధీకులు ఎవరూ లేని వాడని కదా! మరి నేను ఒంటరివాణ్ణెలా అవుతాను?

నాకు—

బంధువులు.... ఉన్నారు
స్నేహితులు..... ఉన్నారున్నారు.
ఆప్తులు.....ఓం! చాలామంది
సంబంధీకులు.....ఎంతో మంది

అమ్మో! నావాళ్ళు చాలామందే ఉన్నారు. ఇంతమంది నా వాళ్ళుండగా నేను ఒంటరిగా ఫీల్ అవడం నా పిచ్చికదూ?

ఛ!...పిచ్చి.....పిచ్చి.....

అన్నట్లు, ఇందరు నా వాళ్ళలో నా వాళ్ళు ఎంత మందబ్బా?!

ఒకటి....రెండు... మూడు....నాలుగు..... నున్నా!

ఊహూ! ఎవరూ లేరు.

ఎవరూ లేరా?

అయ్యో! నిజంగానే ఎవరూ లేరా?

ఎవరూ లేని తనాన్ని నేను భరించలేను మళ్ళీ ఒకసారి లెక్కెడదాం... ప్లీజ్!

.....ఒకటి.....రెండు...

ఆ! ఉన్నారు.....ఉన్నారు.....

నువ్వున్నావ్‌గా!

నన్ను పాదివి పట్టుకోవడానికి, నన్ను గుండెల్లో దాచుకోడానికీ, నన్ను ఓదార్చడానికీ, నా కన్నీళ్ళు తుడవడానికీ, నన్ను సంతోష పెట్టడానికీ, 'రేపు'పై నాలో ఆశల్ని మొలకెత్తించడానికీ నువ్వున్నావ్‌గా!.....

ఊహూ!.... నువ్వూ లేవు!

నువ్వున్నావని నేననుకున్నా!...అంతే...

నువ్వు నా ఎదుట లేకపోయినా నువ్వు నాకోసం ఉన్నావనుకునే ఇంతకాలం గడిపా.

ఇపుడు... నువ్వులేవు

ఐ మీన్... నువ్వున్నావ్! కాకపోతే, నాకోసం నువ్వు లేవు!

ఈ క్షణం వరకూ మనిద్దరి రహితంగా ఈ ప్రపంచాన్ని నేనూహించలేదు. మనిద్దరి సహితంగానే ఈ ప్రకృతినీ ప్రపంచాన్ని, మనుషుల్నీ — మనసుల్నీ, జీవాల్నీ — నిర్జీవాల్నీ, గుడిసెల్నీ — గుళ్ళనీ, మేడల్నీ — మందిరాల్నీ, ఊహించా!

నువ్వెపుడూ నా కెదురుగ్గానే ఉన్నట్లుగా ఊహించా. నిజంగానే నువ్వు ఖచ్చితంగా నా కెదురుగ్గానే ఉన్నావ్... ఉత్తర, దక్షిణ ధృవాల లాగా ! కదూ!

ఎదురెదురుగా ఉన్నా మనిద్దరి శరీరాలలో నీ చేయి నా చేయి రెండూ చాచే ఉన్నాయ్!

కాకపోతే—

నా చేయి ముందుకు చాచి నీ వైపుగా ఉంటే,
నీ చేయి—
వెనక్కి చాచి అటువైపుగా ఉంది.....